

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

18 సెప్టెంబర్ 2025 పేజీలు : 08




- 7 మంది దుర్మరణం
- కారును ఢీకొన్న టర్బో వాహనం
- పరిశీలించిన ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ



# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం పెరమన రోడ్డు సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగి 7 మంది అక్కడికక్కడే మృతి చెందారు. నెల్లూరుకు చెందిన 7మంది కారులో వస్తుండగా ఎదురుగా ఇసుకతో ఉన్న టర్బో వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జుఅయి అందులోని డ్రైవర్‌తోసహా 7 మంది మృతిచెందారు. నెల్లూరు పట్టణానికి చెందిన టి.రాధ (34), శేషం సారమ్మ (40), ఎన్.లక్ష్మి (36), టి.శ్రీనివాసులు (36), డ్రైవర్ బాలవెంగయ్య (38), కత్తి బ్రహ్మయ్య (24), సి.హెచ్.శ్రీనివాసులు (40) మృతి చెందారు. సమాచారం అందగానే సంగం సీఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ, సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని పరిశీలించారు. మృతదేహాలు గుర్తించలేని విధంగా నుజ్జునుజ్జు అయ్యాయి. ఆ మృతదేహాలను పోస్ట్‌మార్టంకై ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జేసీబీ సాయంతో వాహనాలను విడదీశారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి అజిత, అదనపు ఎస్పి, డిఎస్పిలు పరిశీలించారు. మృతదేహాలున్న ఆత్మకూరు హాస్పిటల్ వద్ద మృతుల బంధువుల శోకనాధాలు మిన్నంటాయి. ఇంతటి ఘోరరోడ్డు ప్రమాదం ఇటీవల కాలంలో ఎన్నడూ చూడలేదని అక్కడకు

-మిగతా 2లో

## మంత్రి ఆనం దిగ్భ్రాంతి



పెరమన వద్ద జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో 7 మంది మృత్యువాతబడడం పట్ల రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇంతటి ఘోరరోడ్డు ప్రమాదం జరిగి 7 మంది మృతిచెందడం హృదయ విదారకరమని ఆయన పేర్కొంటూ వారి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి ఆయా కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. హైవే అధికారులు వెంటనే ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ఈ మూడు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపాలని మంత్రి ఆదేశించారు. అత్యవసరంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.

## అండగా ఉంటాం : మంత్రి నారాయణ



సంగం మండలం పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై పెరమన వద్ద టిప్పర్-కారు ఢీకొన్న సంఘటనలో 7 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం మనసును కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రఘాడ సానుభూతి తెలుపుతూ ప్రభుత్వం మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

# నేనున్నాను

### అనే భరోసా ఇస్తున్న సీఎం

- రికార్డుస్థాయిలో ఒకేరోజు 103 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- దాదాపు కోటి రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ
- ఆర్థిక ఇబ్బందులతో తల్లడిల్లుతున్న వారికి కొండంత అండ
- కార్యకర్తల కష్టాన్ని గుర్తించి ఆదుకునే పార్టీ టీడీపీ
- ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 15 విడతలుగా 362 మందికి 4.04 కోట్ల ఆర్థిక సహాయం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి సీఎం చంద్రబాబు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

పెద్ద కొడుకుగా, పెద్దన్నగా, పేదల పెన్నిదిగా అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆపన్నహస్తం అందిస్తూ ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. వందలాది మంది బాధితులకు అండగా నిలుస్తున్న సీఎంకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 102 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.1 కోటి ఆమె అందజేశారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో బుధవారం ఈ మేరకు చెక్కులను అర్హులకు పంపిణీ చేశారు.

కోవూరు నియోజకవర్గ పరిధిలో 99 మంది లబ్ధిదారులకు, అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్లమెంట్ పరిధిలో ముగ్గురు అర్హులకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 15 నెలల వ్యవధిలో నియోజకవర్గంలో 15 విడతలుగా 362 కుటుంబాలకు రూ.4.04 కోట్ల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న

-మిగతా 2లో

### మహిళల ఆరోగ్య భద్రత కోసమే

## 'స్వస్త నారీ-సశక్త్ పరివార్ అభియాన్'




- అక్టోబర్ 2 వరకు మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు
- జిల్లాలో వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యత
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

మహిళల ఆరోగ్య భద్రతే స్వస్త నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ వైద్యశాలలో స్వస్త నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ.. శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళల

-మిగతా 2లో

# స్వచ్ఛతాహి సేవ ర్యాలీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళరావు నగర్‌లో ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసరుగా పని చేస్తున్న గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కేడేట్లు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ర్యాలీ విఆర్ కళాశాల మైదానం నుంచి బయలుదేరి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలి ట్రంక్ రోడ్డు మీదుగా గాంధీ బొమ్మ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వైఓ నందన్, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గాంధీ బొమ్మ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ చేయించారు. ఈ సందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ మిషన్ సౌజన్యంతో నిర్వహిం చబడుతున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు




దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందని, ప్రతి ఒక్కరూ వారు నివసించే ప్రాంతాలను, నెల్లూరు నగరాన్ని, పాఠశాలలను, ప్రభుత్వ కార్యాలయాలను ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛ నెల్లూరు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.. స్వచ్ఛభారత్ కల సాకారమవుతుం దన్నారు. ప్రజలకు అవగాహన కలిగించేందుకే ఈ ర్యాలీని నిర్వహించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు మండల విద్యాధికారులు తిరుపాలు, మురళీధర్, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళరావు నగర్ ఎన్‌సీసీ క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చేరినవారంతా వ్యాఖ్యానించసాగారు. ఆత్మకూరు హాస్పిటల్‌లో తమ బంధువు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా చూసేందుకు నెల్లూరు నుండి బయలుదేరిన 7 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో వారు మృత్యువుపాలుకావడంతో బంధువర్గీయుల్లో విషాదం నెలకొని తీవ్రంగా శోకించసాగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

### ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్‌పి :

నెల్లూరు -ముంబాయి జాతీయ రహదారిపై సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల పరిశీంచారు. ప్రమాదం జరిగిన తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ అజితా మీడియాతో మాట్లాడారు. సంఘటన జరిగిన తీరు గురించి నిశితంగా దర్యాప్తు జరుపుతామన్నారు. టిప్పర్ డ్రైవర్ పోలీస్ కస్టడీలో ఉన్నారని, కేసు నమోదు చేసి రిమాండ్‌కి పంపుతామని ఎస్పీ తెలిపారు.

### ఎంపీ వేమిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారును ఇసుక టిప్పర్ ఢీకొని 7 మంది మృత్యువాత పడటం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం తీవ్ర ఆవేదన మిగిల్చిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిసిన ఎంపీ వేమిరెడ్డి.. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాలని ఆయన కోరారు.

### రోడ్డు ప్రమాదం బాధాకరం : ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది మృతి చెందిన దుర్ఘటన కలచివేసిందని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల ఆత్మశాంతి కలగాలని, బాధిత కుటుంబాలకు దేవుడు మనోధైర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని




స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు.

### మేకపాటి సంతాపం..



ఘోరరోడ్డు ప్రమాదంలో 7 మంది మృతిచెందడం అత్యంత బాధాకరమని, వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతున్నా నని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయా కుటుంబాల వారికి సానుభూతి తెలిపారు. ఇంతటి ఘోరరోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని విక్రమ్‌రెడ్డి కోరారు.

# నేనున్నాను అనే భరోసా ఇస్తున్న సీఎం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు నాయుడికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి సిఎం చంద్రబాబు అని, ప్రజల అవసరాలు గుర్తించే మానవతావాదిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. కోవూరు గ్రామానికి చెందిన పెనుబల్లి శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్త చనిపోయి మూడు సంవత్సరాలు అయినా.. ఆ కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు చేశారని సీఎంను కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమాలతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో ప్రభుత్వం ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

### బ్రెయిన్ స్ట్రోక్ బాధిత కుటుంబానికి రూ.8 లక్షల సహాయం

ఇందుకూరుపేట మండలం గంగపట్నం వాసి మన్నెం వెంకటేశ్వర్లు నెల్లూరు అపోలో బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ రూ.8 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ మంజూరు చేయించారు. ఆర్థికంగా చితికి పోయిన తమ



కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆదుకున్న సిఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు మన్నెం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్‌పర్సన్ దొడ్ల విజయలక్ష్మి, ఎఎంసి ఛైర్మెన్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పార్టీ కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, బుచ్చి టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్‌కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, చప్పిడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య భద్రత కోసమే 'స్వస్త నారీ - సశక్త్ పరివార్ అభియాన్'

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి మూలాధారం నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో "స్వస్త నారీ - సశక్త్ పరివార్ అభియాన్"ను ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆరోగ్య, పోషకాహార అవగాహన పెంపొందించడం, సమయానుకూల వైద్య పరీక్షలు చేయించడం, రక్తహీనత నివారణ, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించడమే లక్ష్యంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జేసీగా పని చేస్తున్నప్పుడు కరోనా సమయంలో డాక్టర్లతో కలిసి పనిచేశానని, డాక్టర్ల వృత్తి ఎంతో విలువైనదన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో వైద్యరంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. మహిళలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, టీబీ నివారణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, డిసిహెచ్‌ఎస్ పరిమళ, ఆర్థోపెడిక్ హెచ్‌ఓడి డాక్టర్ మస్తాన్ బాషా, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వంశీరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం యువ నాయకులు, కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మన్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు విపిఆర్ నివాసంలో ఘనంగా జరిగాయి. మండలంలోని విడవలూరు రామతీర్థం ఊటుకూరు, దండిగుంట, వారిణి, పార్లపల్లి ముదివర్తి, రామచంద్రపురం, వావిళ్ళ గ్రామాల్లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కేక్ కట్ చేసి వంశీకృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలువురు టిడిపి నాయకులు ఈ సంబరాల్లో పాల్గొని వంశీకృష్ణారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంతింటి కల సాకారం చేసుకోండి

### అంగీకార్ 2025 బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పట్టణ ప్రాంతాలలో నివసించే పేదలు ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని ఆమె నివాసంలో హౌసింగ్ అధికారులతో కలిసి ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ 2025 బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గంలో బుచ్చిరెడ్డిపాళెం పట్టణవాసులకు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 పథకం వర్తిస్తుందన్నారు. సొంత ఇళ్ళు లేని పేదలు అక్టోబర్ 31 వరకు దఖాస్తులు చేసుకొని ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 పథకం లబ్ది పొందాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వేణుగోపాలరావు, హౌసింగు డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం హౌసింగ్ ఏఈ కేసీ పెంచలయ్య పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకలకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ శ్రీనాథ్ రెడ్డి, జలదంకి మండల బిజెపి అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. 'మోడీ ఒక దూరదృష్టి గల మహానాయకుడు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో సత్తా చాటుతూ, శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది. ఆర్థిక, సాంకేతిక, రక్షణ, వ్యవసాయం, సంక్షేమం ప్రతి రంగంలో ఆయన చేసిన కృషి అప్రతిహతం' అని అన్నారు. మోడీ ప్రగతిశీల దృక్పథంతో దేశవ్యాప్తంగా అనేక చారిత్రాత్మక పథకాలు అమలవుతున్నాయని ఆయన వివరించారు. వాటిలో ముఖ్యంగా స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా పరిశుభ్రత విప్లవం, ఉజ్వల యోజన ద్వారా కోట్లాది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, మేక్ ఇన్ ఇండియా ద్వారా పరిశ్రమల అభివృద్ధి, ఉద్యోగావకాశాల సృష్టి, డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతికత ప్రతి ఇంటికి చేరవేయడం, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించడం, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు, ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఆర్థిక సాయం వంటి అనేక పథకాలు ప్రజలకు నేరుగా మేలు చేకూరుస్తున్నాయని వివరించారు.ఇక రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చాతుర్యమైన పాలన, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారం, యువనేత నారా లోకేష్ బాబుల ఆధునిక ఆలోచనలు కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు వెళుందన్నారు. రాష్ట్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అమూల్యమని తెలిపారు. ఈ జన్మదిన వేడుకలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించగా, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా పాల్గొని యువతను రక్తదానానికి ప్రోత్సహించారు. అనంతరం మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు పులుగుంట మధు మోహన్ రెడ్డి, యువత అధ్యక్షులు మునగాల తిరుముల రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కూరపాటి మాలకొండా రెడ్డి,జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య, తోట మురళి, జానీ, బిజెపి నాయకులు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, తిరుపతి రెడ్డి, ఒంటేరు రాకేష్ రెడ్డి, బీజేపీ బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వెంకటాచలంలో మోడీ జన్మదిన వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా వెంకటాచలం మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు హస్నాపురం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల హాస్టల్‌లో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధానమంత్రి మోడీ కృషి చేస్తున్నారు. ప్రస్తుతం జిడిపి పరంగా భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కృషి చేస్తారని విశ్వసిస్తున్నాం. మోడీ గారికి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు అని అన్నారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంచి శ్రీనివాసులు యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఆర్మూర్ల మురళి, మండల ప్రధాన కార్యదర్శి గొత్తల నరేష్, మాధవ్, శ్రీహరి, మహేష్, మురళి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుబర్తిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని పెనుబర్తిలో అధిక యూరియాపై అవగాహన సదస్సు, పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా ఎక్కువగా వాడటం వలన కలిగే అనర్థాలు గురించి, పచ్చి రొట్టె ఎరువులు వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. పిఎండిఎస్ కిట్‌ల గురించి కూడా వివరించడం జరిగినది. అలాగే రైతులు విధిగా పచ్చి రొట్ట ఎరువులు వేసుకొని 45 రోజుల తర్వాత భూమిలో కలియదున్ని న యెడల భూమిలో సేంద్రీయ కర్బనం పెరిగి తద్వారా మనం వేసే రసాయన ఎరువులు మొక్కకు బాగా అందుబాటులోకి తీసుకొస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని పిఎండిఎస్ కిట్లు తమకు కావాలని తెలియజేశారు కావలసిన రైతులందరికీ తయారు చేసి ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్, విస్తరణ అధికారి షర్మిల సేంద్రీయ వ్యవసాయం సిబ్బంది నిర్మల, నందిని, మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**సంగం, మేజర్‌న్యూస్ :** దువ్వూరు గ్రామంలో స్వస్థి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ డాక్టర్లు శ్రీనివాసులు రెడ్డి,అశోక్ కుమార్ నిర్వహించారు మెడికల్ క్యాంపులో అన్నీ రకాల వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా 12 కౌంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

## అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గ్రామంలో శిథిలావస్థకు చేరిన మెయిన్ ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని బుధవారం వైఎస్ ఎంపీపీ గుంటుపల్లి మాల కొండయ్య చౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్యలు ఎంఈవో-2 టీ శ్రీనివాసులకు వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరి కూలే దశలో ఉం డడంతో ఏడాదిగా పాఠశాలను అద్దె భవనంలో నిర్వహిస్తున్నారన్నారు. అద్దె భవనంలో ఉపాధ్యాయులు, విద్యార్డులకు సరైన వసతుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు.

## వీఎస్‌యూలో ఇంటర్నేషనల్ మైక్రోఆర్గానిజం డే

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మైక్రోఆర్గానిజం డేను ఘనంగా నిర్వహించారు. సూక్ష్మజీవుల ప్రాముఖ్యత, మానవ జీవన విధానంలో వాటి పాత్రపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రదర్శనలు, పోస్టర్ ప్రెజెంటేషన్లు, వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఏఎస్పేట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏఎస్ పేట ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ కేకు పంచి పెట్టారు అలాగే డ్రగ్స్ ఫ్రీ ఇండియా. ఫిట్ ఇండియా ప్రకృతి పర్యావరణం పరిరక్షణ లాంటి సేవా కార్యక్రమాలు అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరగనున్న సందర్భంగా హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రము అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలగపాటి వెంకటేశ్వర్లు ఇన్చార్జి ఎంపీడీవో రేణుక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే కావ్యాన్ని కలిసిన నూతన ఆర్టీఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సాధారణ బదిలీల్లో ఇటీవల కాలంలో పనిచేస్తున్న ఆర్టీవో బదిలీ అయ్యారు. వారి స్థానములో నూతనంగా ఆర్టీవోగా బాధ్యతలు చేపట్టిన పి.మురళీధర్ బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు భద్రత చర్యలు తీసుకోవాలని వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించేలా నియమ నిబంధనలు పై దృష్టి పెట్టాలని తెలిపారు.

## దసరా ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని బృందావనం కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 3వరకు నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసములు ఎమ్మెల్యే ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసిందిగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఆహ్వానించారు. అనంతరం వారు తప్పక హాజరవుతానని తెలిపారు.

## కేజీబీవీలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న( కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. 2025-26, సంవత్సరానికి ఆరో తరగతిలో 4, సీట్లు,7, తరగతిలో ఒక ఖాళీ, 10, తరగతిలో ఒక కాళీ ఉన్నట్టు ఆమె తెలిపారు. ఆసక్తిగల బాలికలు,వారి తల్లిదండ్రులు, విద్యార్థి, యొక్క సర్టిఫికెట్లతో, పాఠశాల వద్దకు వచ్చి సంప్రదించాలని కోరారు.

## ఏఎంసీ డైరెక్టర్‌ను అభినందించిన మాలకొండ రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్గా నూతనముగా నియమించిన తుమ్మల రమణమ్మకు సభ్యులు మాలకొండరెడ్డి బుధవారం వారి నివాసంలో వారిని కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రమణమ్మ కావలి గ్రామీణ ప్రాంతానికి అలాగే మార్కెటింగ్ కమిటీకి వండి తెచ్చే విధంగా రైతులకు సేవలు అందించాలని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ శాస్త్ర విజ్ఞానాన్ని వారికి అందించి గిట్టుబాటు ధరలు గ్రామీణ ప్రాంత రైతులకు సౌకర్యములు కల్పించడానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య సహాయ సహకారాలతో రైతు సోదరులకు ఎనలేని సేవలు అందించి రైతుల మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు తుమ్మల కృష్ణ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన కృష్ణారెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలను నెల్లూరు జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యాధికారి బివి కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. తరగతి గదులను తనిఖీ చేశారు కళాశాలలో విద్యార్థుల ప్రతిభను అంచనా వేసి వారికి పరిక్షలకు సంబందించిన వివిధ సూచనలు చేశారు.పాఠాలను సులువుగా అర్థం చేసుకునేందుకు మెలకువలు తెలియజేసారు. సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం అమలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థుల హాజరు మెరుగవ్వాలని, హాజరు తక్కువగా ఉంటే విద్యార్థులు పరీక్షలకు అనుమతి ఉండదని, ప్రభుత్వం అందించే 'తల్లికి వందనం' పథకానికి అర్హత ఉండదని విద్యార్థుల హాజరు మెరుగుకు తల్లిదండ్రులు సహకారం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందికి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. స్కూల్ గేమ్స్ అండర్-19 జిల్లా జట్లకు ఎంపికయిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మెరుగునా క్రీడా సౌకర్యాలు కల్పించిన ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు.

# ఆర్థిక, విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

▸ ఆత్మకూరులో యాత్రకు బైక్‌ర్యాలీతో స్వాగతం ▸ ప్రభుత్వవైఖరిపై ధ్వజమెత్తిన నాయకులు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సమస్యలు పరిష్కరించడంలేదని, హామీలు అమలుచేయడం లేదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరితోనే తాము రోడ్డెక్కాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆర్థిక, విద్యారంగ సమస్యపై రణభేరి పేరుతో యాత్ర ప్రారంభించగా బుధవారం ఈ యాత్ర ఆత్మకూరుకు చేరుకుంది. స్థానిక యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున మోటర్‌బైక్‌ల ర్యాలీనిర్వహించి యాత్రనాయకులకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15నెలలు గడిచినా సమస్యలకు పరిష్కారం లభించలేదని, దాంతో ఉద్యమించాల్సిన పరిస్థితి ఆసన్నమైంద న్నారు. సమస్యలు పరిష్కరించకపోగా విద్యా వ్యవస్థను బలహీనపరిచారని ఆయన విమర్శించారు. తాత్కాలిక నియామకాలేతప్ప శాశ్వత నియామకాలు లేవని, బదిలీలు,పదోన్నతులు జరిగి 3నెలలైనా ఇంకా ఉపాధ్యాయులు పాతస్థానాల్లోనే పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 3నెలలుగా మినిమంటైమ్‌స్కేల్ టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులకు పట్టడం లేదన్నారు. విద్యాహక్కుచట్టం, ప్రపంచబ్యాంక్ సాల్ట్‌పథకం అమలుపేరుతో 3వవంతు ప్రైమరి స్కూళ్ళు ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారిపోయాయ న్నారు. సగంపైగా హస్కూళ్ళు సింగిల్‌సబ్జెక్టు స్కూళ్ళుగా తయారయ్యాయ న్నారు. ఉపాధ్యాయుల సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని, సిపిఎస్ రద్దు లాంటి హామీలు అమలుకునోచుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. యోగాంధ్ర, మెగా పేరెంట్‌టీచర్స్‌మీటింగ్ అంటూ బోధనకు ఆటంకం కల్గించారన్నారు. ప్రభుత్వ ఆలోచనల్లాగా అధికారులతీరుకూడా ఉందని, విద్యార్థులకు నాలుగు అక్షరాలు చెప్పాల్సిఉండగా ఆన్‌లైన్, అప్‌లోడింగ్ కార్యక్రమంగా విద్యాశక్తికార్యక్రమాన్ని మార్చేశారని కూడా ఆయన విమర్శించారు. 12వ పిఆర్‌సికమీషనర్ రాజీనామాచేసి 15నెలలు గడిచినా మరొకరిని నియమించలేదని, ఒక్క డిఏ కూడా ఇవ్వలేదని, సిపిఎస్ రద్దుకు ఒక్కడుగుకూడా ముందుకు పడలేదని, కేంద్రప్రభుత్వం ఇచ్చిన మెమో57సైతం అమలుచేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఆయన ధ్వజమెత్తి సమస్యలను ఏకరువుపెట్టారు. ఈ పరిస్థితిలను అందకరికీ వివరించి అందరినీ ఉద్యమానికి సమాయత్తం చేయాలన్న లక్ష్యంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల15నుండి19వతేదీ వరకు ఐదుదళాలుగా రణభేరి యాత్ర నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం తధ్యమని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చలపతిశర్మ, గౌరవాధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, వేదిక ప్రధానకార్యదర్శి విజయకుమార్, జిల్లా కార్యదర్శులు బాలరాఘ వయ్య, ఖాజావలి, మోహన్‌ప్రసాద్, ఎం.గంగాధర్, ఆత్మకూరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మోహన్‌రావు, ఖాదర్‌బాషా, ఏఎస్‌పేట మండల ప్రధానకార్యదర్శి ఖాజారహమతుల్లా, జిల్లా ఆడిట్‌కమిటీ మెంబర్ మల్లికార్జునరావు, మర్రిపాడు మండల ప్రధానకార్యదర్శి కటారి సుధాకర్, అనంతసాగరం మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శిలు వివిరెడ్డి, సాధిక్ హుస్సేన్, సీనియర్ నాయకులు ప్రసాదురావు, నాయకులు పార్లపల్లి సుధాకర్‌రరావు, పెంచలయ్య, మస్తాన్‌షరీఫ్, రిటైర్ ఉపాధ్యాయులు లక్కు కృష్ణప్రసాద్, బి.శ్రీనివాసులు, నారయ్య, సుధాకర్‌రావు, కె.సురేష్, సిఐటియు మండల ప్రధానకార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, పలువురు యుటిఎఫ్, ఇతర అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీడీని కలిసిన నెల్లూరు జిల్లా ఏపీఈజేయు నేతలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ)గా సత్యసాయి జిల్లా నుండి ప్రమోషన్ పై వచ్చిన పి.వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీఈజేయూ) నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, ఎడిటర్లు ఆయనను మర్యాపూర్వకంగా కలిసి, దుశ్శాలువాతో సత్కరించి, బొకే, స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీడీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమాచార శాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు సమష్టిగా పనిచేసి సమాజానికి ఉపయోగపడే వార్తలను అందించాలని ఆయన సూచించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. నూతన డీడీకి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ నెల్లూరుజిల్లా అధ్యక్షులు గట్టుపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో- కన్వీనర్ ఉడతా రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు సరళమ్మ, ఉదయ్ కుమార్ రెడ్డి, డి.వరప్రసాద్, జాయింట్ సెక్రటరీలు ధర్మాసనం ఉదయ్ కుమార్, వెంకటరమణ, మధుసూదన్ రావు, సునీల్, సీనియర్ రిపోర్టర్ శివరామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విట్స్‌లో రక్తదాన శిబిరం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయమని పిబిఆర్ విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదిన సందర్బంగా అఖిల భారతీయ తెరాపంథ్ యువక పరిషత్ రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0 పేరిట ప్రపంచంలో అతిపెద్ద రక్త సేకరణ కార్యక్రమం చేపట్టిందని, ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారులు, రెడ్‌క్రాస్ సహకారంతో విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. అమృత్ మహోత్సవ్ 2.0 ను పుర స్కరించుకొని విట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ అఫీసర్ డా.మధుకర్ పర్యవేక్షణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారి సహకారంతో నిర్వహించిన, ఈ శిబిరంలో 75మంది విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.అనిల్ కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. అన్ని దానాల్లో రక్తదానం ఎంతో ఉత్తమమైనదని, అత్యవసర సమయాల్లో ఇది మనిషికి జీవం పోస్తుందని, బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు ఉంచు కొనడం చాలా అవసరంఅని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవి ప్రకాష్, వైస్ చైర్మన్ కె హరి నారప రెడ్డి, కళాశాల సిబ్బంది డా.ప్రవీణ్ కుమార్, డా.మహేశ్వర రెడ్డి, డా.గిరీష్ గాంధీ, డా.రజ్వీ, పరిపాలనాధికారి రామ కృష్ణ, రామకృష్ణారెడ్డి, షబ్బీర్ పాల్గొన్నారు. ప్రపంచ రికార్డు కొరకు రక్తదాన శిబిరాన్ని కళాశాలలో నిర్వహించడం పట్ల కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర కుమార్ రెడ్డి అకడమిక్ డైరక్టరు డా.ప్రత్యూషరెడ్డి కళాశాల అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.డి.లిఖిత్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తమసంతోషాన్ని వ్యక్తపరిచారు.

## గ్యాస్ డెలివరీ బాయ్స్‌పై యాజమాన్యం చర్యలు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** సూర్య దినపత్రిక వార్తకు స్పందించిన గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం. ఏజెన్సీలో దినసరి కూలీగా ఉన్న కొందరు గ్యాస్ ఆటో డ్రైవర్లు యాజమాన్యం పేరు చెప్పి అక్రమ వస్తువులు చేస్తున్నారని తమ దృష్టికి రావడంతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆటో డ్రైవర్లను నిలిపి వేస్తున్నట్లు యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా ఏజెన్సీ మేనేజర్ పవన్ మాట్లాడుతూ.. ఇకపై ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా గ్యాస్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని అన్నారు.

సూర్య ఎఫెక్ట్

## ఉదయగిరిని జిల్లా ఏర్పాటు చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త జిల్లాల పేర్ల మార్పులు చేయడం సరిహద్దులు చేర్పులు మార్పులు చేయడానికి అధ్యయనం చేయడం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడం జరిగింది. ఇందులో భాగంగా మంత్రివర్గ ఉప సంఘం ఏమైనా సూచనలు సలహాలు ప్రజలు, ప్రజాప్రతినిధులు నుండి అర్జీ రూపంలో ఇవ్వమని కోరడం జరిగిందని బుధవారం మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెనుకబడిన అనాదిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురైన ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు కోరారు. కాబట్టి ప్రభుత్వం చేపట్టిన క్రొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా నెల్లూరు, ప్రకాశం కడపలోని 21 మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లా చేయాలని తహశీల్దార్‌కి రెప్రజెంటేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వసంతం లోనికి అడుగుపెట్టనమోడీకి ఉదయగిరి బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయగిరి యాదవ వీధిలో బూతు నెంబరు 51 బూత్ అధ్యక్షురాలు దగ్గుబాటి హైమావతి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం మోడీ పెట్టిన సంస్కరణలు తెలియజేయడం జరిగినది తల్లికి గుర్తుగా ఒక ఒక మొక్క నాటడం కొండాయపాలెం సచివాలయం మోడీ చిత్రపటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాసులురెడ్డి నారాయణరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీహరి ఉపాధ్యక్షుడు కార్తీక్ సుధీర్ బూత్ కమిటీ అధ్యక్షులు క్రియాశీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ లో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం సకల కళలకు ఆద్యుడు, విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యుడైన శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ విశ్వకర్మ చిత్రమటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో మోహన్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ పేదల పక్షపాతి



- ఏపీ అభివృద్ధికి ప్రధాని చేయూత
- కాంగ్రెస్ పార్టీ బీసీలను ప్రధానిగా చేసిందా
- బీజేపీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది
- నెల్లూరులో ప్రజలకు రక్షణ లేకుండా పోయింది
- సింహపురిలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు
- జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ పేదల పక్షపాతి, ఏపీ అభివృద్ధికి ప్రధాని నిత్యం చేయూత అందిస్తున్నారని ఐదు సంవత్సరాల నుంచి దేశ వ్యాప్తంగా పేదలందరికీ ప్రతి నెల ఐదు కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. ముందుగా విశ్వకర్మ జయంతి, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా పప్పుల వీధిలో గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు, ముఠా కార్మికులు ర్యాలీగా టౌన్ హాల్లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్ రెడ్డి అధ్యక్షతన వక్తలుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంగచాలిక్ రామదండు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎస్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను ఏనాడైనా ప్రధానిగా చేసిందా.! అని ఎద్దేవా చేశారు బీసీలను ప్రధానిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకే దక్కుతుందన్నారు. బిజెపి అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, ఇటీవల కాలంలో నెల్లూరులో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సింహపురిలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్న కట్టడి చేసే అధికారులు లేకుండా పోయారన్నారు. అంతకుముందు వక్తలు మాట్లాడుతూ.. మానవాళికి కావలసిన అన్ని రకాలైన పనిముట్లు తయారుచేసి ప్రపంచానికి నాగరికతను తెలియజేసిన మన ఆది పురుషుడు మూలము అయిన విశ్వకర్మ ను కోనియాడుతూ అలాగే సేవా పక్షోత్సవాలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జీ పుట్టినరోజు సందర్భంగా దేశమంతా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రక్తదాన శిబిరాలు,స్వచ్ఛత అభియాన్, ఆరోగ్య శిబిరాలు, నమో మారథాన్ అంటే ఆత్మ నిర్భర్ భారత్ వికసిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు అలాగే చరిత్రలో ఈరోజు చిట్టచివరి సంస్థానం అయిన రజాకర్లను మన దేశంలోకి విలీనం చేసిన రోజు అందుకు మన సర్దార్ వల్లభాయ్ పటేల్ మన దేశానికి చేసిన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజేష్, యన్.సి. పెంచలయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శులు యశ్వంత్ సింగ్, వై.ఫణిరాజు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎం.సురేష్, సీనియర్ నాయకులు ఎం.ఈశ్వరయ్య, జి.విజయ్ కుమార్ యాదవ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుభాషిని, జిల్లా కార్యదర్శి సుజన, నెల్లూరు జిల్లా మీడియా ఇంచార్జ్ సి. శ్రీనివాసులు రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బోగోలు మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు వీరాల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బోగోలు మండలంలోని వినాయక టెంపుల్ వీధిలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. అనంతరం బోగోలు మేజర్ పంచాయతీలోని అప్పర్ ప్రైమరీ పాఠశాలలోని చిన్నారులకు చాక్లెట్లు పంపిణి చేశారు. ముంగమూరు ఆదరణ కేంద్రంలోని సభ్యులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. యావత్ ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా నరేంద్ర మోడీ అందిస్తున్న సేవలను ప్రతి భారతీయ పౌరుడు గుర్తు చేసుకోవాలని నరేంద్ర మోడీ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని భాజపా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరాల శ్రీనివాస యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూకసాని శ్రీనివాస్ యాదవ్, మండల బీజేపీ మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి



గూపి కృష్ణ యాదవ్, ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రి రావు, ఇర్ల వెంకట రమణయ్య, బీజేపీ సీనియర్ నాయకులు గోవిందరాజు, ఓబీసీ అధ్యక్షు బాలసుబ్రమణ్యం, పి.సురేష్, కార్యదర్శి పసుపులేటి సూర్యం, రాచూరి కిషోర్, రావి తేజ, బాబు శ్రీను, గూపి కొండయ్య, సుబ్బారావు, నారాయణ, ఢిల్లీ రవి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మోడీ 75వ జన్మదినోత్సవం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మోడీ 75వ జన్మదినాన్ని- విశ్వకర్మ పూజ కార్యక్రమాన్ని నెల్లూరు మూలపేట అలంకార్ సెంటర్లోను. ఈఎస్ఆర్ఎం స్కూల్ నందు బీజేపీ నేతలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నేత కందికట్ల రాజేశ్వరి మాట్లాడుతూ.. మోడీని జన్మదినాన్ని మా కుటుంబంలో సభ్యుని జన్మదినం చేసినట్లుగా ఆనందిస్తున్నామన్నారు. ప్రపంచ దేశాల ముందు భారతీయుని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి మోడీ. ఆపరేషన్ సింధూర ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడమే కాకుండా భారత సైనిక శక్తిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన వ్యక్తి మోడీ. అయోధ్య రామాలయ నిర్మాణం ద్వారా కోట్లాదిమంది ఆకాంక్ష నెరవేర్చిన వ్యక్తి మోడీ. దేశంలో ఉన్నత పదవిలో ఉన్న తన కుటుంబాన్ని సాధారణ కుటుంబం గానే భావించి నిరాడంబరంగా జీవిస్తున్న వ్యక్తి మోడీ. ప్రతి బిజెపి కార్యకర్తకు ఆదర్శప్రాయుడన్నారు.

ఈ కార్యక్రమంలో మూలపేట అధ్యక్షులు పద్మావతి, ఏవి సుబ్బయ్య, మనోశ్రావ్యా. చంద్ర, వీర రాఘవులు, అల్లూరు నాగేంద్ర సింగ్ సరస్వతి, టి.శ్రీనివాసులు, కందుకూరు శివకుమార్, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో విశ్రాంతి ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నెల్లూరు జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవి విరమణ చేసిన తమకు చెల్లించాల్సిన బకాయిల కోసం అనేకసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులతో విన్నవించిన తమ డిమాండ్ల పరిష్కారం కావడం లేదని విమర్శించారు. 35 సంవత్సరాల పాటు సేవ చేసి పదవి విరమణ చేసిన తమకు చివరి రోజుల్లో తాము దాచుకున్న నిధిని ప్రభుత్వం ఇవ్వకపోవడంతో మా కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పదవి విరమణ చేసిన కొంతమంది ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తీసుకోకుండానే చనిపోయారని పేర్కొన్నారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న కొంతమందికి బెనిఫిట్స్ ఇచ్చి మిగిలిన వారికి నిరాకరించడం ఏ న్యాయ సూత్రాలు ప్రకారం చేశారో అర్థం కావడం లేదన్నారు. 2014 సంవత్సరం నుంచి మెడికల్ బిల్స్ అందడం లేదని, అదేవిధంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 2021 నుంచి లేదన్నారు. జనవరి 2022 సంవత్సరం నుంచి ఆగస్టు 2022వరకు పిఆర్సి శాలరీ అరియర్స్ ఇంకా చెల్లించలేదని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం మంజూరు చేసిన డిఎ అరియర్స్ 2018 నుండి 2021 వరకు చెల్లించలేదన్నారు. రిటైర్ అయిన వారికి హెచ్‌పిఎల్, ఇంక్రిమెంట్ అరియర్స్ చెల్లించలేదని పేర్కొన్నారు. సమావేశంలో ఎల్.కిరణ్మయ్, జానకి రామయ్య, గురు ప్రసన్న, మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమాచనూరులో స్వచ్ఛభారత్ కార్యక్రమం




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీన్ మాధవ్, బీజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పుట్టేటి సురేందర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంధి మల్లికార్జునరెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా చిన్నమాచనూరులో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం మర్రిపాడు మండల బీజేపీ అధ్యక్షుడు బోగల మురళిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఎం పార్టీ నాయకులు తిరుపతి నాయుడు పాల్గొని ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రేరణతో స్వచ్ఛ భారత్ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. పరిశుభ్రమైన వాతావరణమే ఆరోగ్యకరమైన సమాజానికి దారి తీస్తుందని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కోడూరు బ్రహ్మయ్య ఆచారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ మహొత్సవ పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా విశ్వ సృష్టి కర్త అయిన విశ్వకర్మ భగవాన్ జయంతి అనేది ఆయనకు అంకితం చేయబడిన హిందూ పండుగ కాబట్టి పురాణాలలో దేవతల వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. తంతకావున అన్ని పండుగలతో సహా ఈ పూజను అత్యంత వైభవపేతంగా జరుపుకుంటారు. ముఖ్యంగా, వాస్తు శాస్త్రం, యాంత్రిక శాస్త్రం రంగంలో పనిచేసే వారికి ఈరోజు చాలా ముఖ్య మైనది. ఈ రంగంలో ప్రజలు తాము చేసే పనులు విజయవంతం కావాలని, ఆ దేవుని ఆశీస్సులతో తమ కుటుంబం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ విశ్వకర్మను మనస్ఫూర్తిగా భక్తిశ్రద్ధలతో ఘనంగా ఈ పండుగని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఆర్.రత్నాచారి, డి.నరసింహశాస్త్రి, బి.చెంచయ్య, ఆర్.సురేష్, ఏ రమణయ్య, ఏ.రమేష్, బి.ఆనంద్, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో అసాంఘిక కార్యక్రమాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిఎంఆర్ వాటర్ ప్లాంట్ వెనుకనున్న జగనన్న కాలనీలో అసంపూర్తి గృహాలలో రేయి పగలు అని తేడా లేకుండా మద్యం బాబులు నిత్యం మద్యం సేవిస్తూ స్థానికంగా నివాసం ఉంటున్న వారికి సౌకర్యం కలిగిస్తున్నారు. పగలు మగవారు పని నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు ఈ సమయంలో ఆడవారు ఇంటి వద్ద భయంతో బయటకు రాకుండా తాళం వేసి ఇంటిలోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకతాయిలను కట్టడి చేయాలని ఆయా ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్రీయపోషణ మాసోత్సవం ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఆత్మకూరులో ఐసిడిఎస్ కార్యాలయంలో రాష్ట్రీయపోషణమాసంను సిడిపివో పి.సునీలత ప్రారంబించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆమె విడుదల చేశారు. పోషణమాసోత్సవంలో పిల్లలకు సంబంధించిన వివిద అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని సునీలత ఈసందర్భంగా మాట్లాడుతూ తెలిపారు. స్థూలకాయం నివారణ, బాల్యదశ సంరక్షణ, విద్య, శిశు మరియు చిన్నపిల్లల అలవాట్లు, పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం తదితర అంశాలపై ఈ మాసోత్సవాలను ఈనెల17వ తేదీ నుండి అక్టోబర్16వతేదీ వరకు గ్రామగ్రామాన, వాడవాడలా తమ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని సిడిపివో వెల్లడించారు. జిల్లా స్త్రీశిశుసంక్షేమశాఖ పి.డి బి.హేనాసుజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఊబకాయం సాధారణ ప్రమాదంగా మారిందని, అందులో బాల్యఊబకాయం అనేది తీవ్రసమస్యగా ఉందని, కొద్ది సంవత్సరాల్లోనే చిన్నారుల ఊబకాయం సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు, వారి పిల్లల ఆహారపు అలవాట్లుతోపాటు రోజువారీ దినచర్య, శారీరకశ్రమ, నిద్ర వంటి విషయాల్లో శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. పిల్లల్లో మంచి ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని, జంక్‌ఫుడ్‌నసకు దూరంగా ఉంచాలని, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లలను అతిగా తిననివ్వరాదని, తినేటపుడు సెల్‌ఫోన్లు, టివిలకు దూరంగా ఉంచాలని ఆమె సూచించారు. పోషణమాసోత్సవాల ద్వారా అందరూ అవగాహన పెంపొందించుకోవాలని, తమ బిడ్డలకు సరైన మార్గంలో శక్తివంతమైన పోషణను అందించాలని సునీలత సూచించారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాది అని, చిన్నారుల ఆహారవినియోగంపట్ల శ్రద్ధ అత్యంతావశ్యకమని సునీలత పేర్కొన్నారు. ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో అన్ని సెక్టార్లలో సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పోషణ మాసోత్సవ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని, అందరూ తగిన అవగాహన పెంపొందించుకోవాలని సునీలత కోరారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు పౌష్టికాహారాన్ని సిడిపివో అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, రమాదేవి, పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి రైల్వేలైన్ భూసర్వేలో అవకతవకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం ఏర్పాటుకు సంబంధించి భూసేకరణకు నిర్వహించిన సర్వేలో పలు అవకతవకలు చోటుచేసుకున్నాయని పలువురు రైతులు ఆందోళనకు దిగారు. ఆత్మకూరు పట్టణ బైపాస్‌రోడ్డువద్ద రవితేజకళ్యాణమండపం వెనుకభాగాన భూసర్వేలో అనేక అవకతవకలు జరిగి దాదాపు25మంది రైతులు నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. మంచిగలపాటి హజీరీబాబుశింగ్ సర్వేనెంబర్ 1175/2లో 1.93ఎకరాలు, 1175/1లొ ఒక్క ఎకరా ఉండగా ప్రక్కపొలం యజమాని చాంద్‌బాషా పేరుతో రెండు ఎకరాలు తప్పుగా నమోదైందన్నారు. భారతిభాయ్ అనేపేరుమీద 50సెంట్లు తప్పుగా పడిందన్నారు. నష్టపోయిన రైతుకు ఒక ఎకరా మాత్రమే చూపుతున్నారన్నారు. పడాలమీనమ్మ సర్వేనెంబర్‌లు 1182/5ఏ1, 1182/5ఏ2, 1257/1 లలో దాదాపు 1.68ఎకరాలు ఉండగా సర్వేలో ఒక ఎకరా పోతుంటే జాబితాలో 50సెంట్లుగా చూపారన్నారు. 1175నుండి1196సర్వేనెంబర్ వరకు పలు అవకతవకలు జరిగాయని రైతులు చెర్లో రామిరెడ్డి, చాంద్‌బాషా, చెర్లో మహేశ్వరి, దేవరాల వేణుగోపాల్‌రెడ్డి, షేక్ నశీమా, షేక్ బాబు, చెర్లో శ్రీనివాసులురెడ్డి, షేక్ ఖాదర్‌బాషా, గౌరవరపు రమణారెడ్డి, చెర్లో రవీంద్రారెడ్డి, చెర్లో వెంకటేశ్వర్లురెడ్డి, చెర్లో ప్రసూన, చెర్లో శ్రీనివాసులురెడ్డి, తోట కృష్ణయ్య, దగ్గుమాటి వెంకటేశ్వర్లు, మిస్పమనేని రామచంద్రరావు, కృష్ణారావు, పఠాన్ మజూర్ తదితరులు తాము నష్టపోతున్నామని తెలిపారు. ఈ భూములను రీసర్వేచేసి నిర్ధారించి తాము నష్టపోకుండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## విజయన్నను నిందించడానికి..

# నీకు మనసు ఎలా వచ్చింది కృష్ణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని చింతా రెడ్డిపాలెం నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డితో తిరిగిన వ్యక్తులు ఈరోజు ఆయనపై బురద చల్లడం సరికాదని తెలియజేశారు. అలాగే ఆ ముగ్గురు వ్యక్తులు బత్తల కృష్ణ, గంగి జయరామిరెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి కాకుండా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దగ్గర ఉన్న మరి కొంతమంది నాయకులు గతంలో విజయ కుమార్‌రెడ్డి దగ్గర పనిచేసిన వ్యక్తులు ఇలా మాట్లాడడం సమంజసం కాదని తెలియజేశారు. అదేవిధంగా ఎవరో కళ్ళల్లో ఆనందం చూడటానికి మీ స్థాయికి మించి మాట్లాడడం సరికాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్రలకు, ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించండి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని గోపాలమిత్రలు, ఉద్యోగం భద్రత సమస్యలుపై ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి బుధవారం వినతి పత్రంఅందజేశారు. ఉదయగిరి నియోజకవర్గం జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు నెత్రుత్వంలో అందచేయటం జరిగింది. గత 20 సంవత్సరాలు పైబడి గ్రామస్థాయిలో పశువైద్యం చేస్తూ జీవనంసాగిస్తున్నామని, ప్రభుత్వం మాకు అన్ని విధాలసహాయసహకారాలు అందిస్తామని చెప్పారని గత తెలుగుదేశంప్రభుత్వంలోనే గోపాలమిత్రల నియమాకం చేయడం జరిగిందని వారందరికీ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. దీని మీద ఆధారపడి గ్రామాల్లో నివసిస్తూ రైతులకు, పశువుల పెంపకం దారులకు ఎన్నోసేవలు అందిస్తున్నామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర, జిల్లాఅధ్యక్షులు కె.శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలశెట్టి శ్రీనివాసులు, చిట్టేటి ఆనందరావు, కొట్టే ప్రభాకర్, బద్దిపూడి సూరిబాబు, నియోజకవర్గం జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, మండల అధ్యక్షులు తోట మురళి, మండల ఉపాధ్యక్షులు రఘు, వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపాళెంలో పొలంపిలుస్తోంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పంటసాగు, యాజమాన్య విధానాల పట్ల, ఎరువుల వినియోగంపట్ల, ప్రకృతివ్యవసాయం గురించి అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు, ప్లకార్డులుతో గ్రామంలో అధికారులు, సిబ్బంది, రైతులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. రైతులుందరూ పంటసాగుగురించి ఇక్రాప్ నమోదు చేసుకోవాలని, కౌలురైతులు తప్పకుండి సిపిఆర్‌సి కార్డులు పొందాలని ఆయన కోరారు. అధికమోతాదులో యూరియా వినియోగం వలన కలిగెడి ఇబ్బందులు, ప్రకృతివ్యవసాయం వలన కలిగెడి ప్రయోజనాలు, సిసిఆర్‌సి కార్డులు గురించి కిషోర్‌బాబు వివరించి రైతులకు అవగాహన కల్పించారు. పంటలసాగులో విచక్షణా రహితంగా ఎరువులను వినియోగించరాదని, ప్రధానంగా యూరియాను అధికంగా వాడడంవలన అనేక అనర్ధాలుంటాయని ఆయన వివరించారు. నేల, నీరు, గాలికాలుష్యం నుండి పంటలను కాపాడుకునే విధానాలను గురించి కూడా కిషోర్‌బాబు అవగాహన కల్పించారు. రైతులు తప్పకుండా భూసారపరిక్షలకనుగుణంగా యూరియా వాడుకోవాలని, దాంతో ఖర్చులు తగ్గుతాయని, దిగుబడులు పెరుగుతాయని వ్యవసాయాధికారి వివరించారు. ప్రకృతివ్యవసాయం అత్యంత ప్రయోజనకరమని, తద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లబిస్తాయని, వ్యయం గణనీయంగా తగ్గుతుందని, దిగుబడులు లాభదాయకంగా ఉంటాయని కిషోర్‌బాబు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, పిఎండిఎస్ కిట్‌ల గురించి ఏపిసిఎన్‌ఎఫ్ (ప్రకృతివ్యవసాయం) మాస్టర్‌ట్రైనర్ వెంకటలక్ష్మి రైతులకు వివరించారు. ఈసందర్భంగా రైతులకు పిఎండిఎస్ కిట్‌లను రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విహెచ్‌ఏ సంధ్యారాణి, ఏపిఎన్‌ఎఫ్ సిబ్బంది, ఐసిఆర్‌పిలు శ్రీనివాసులు, తిరుపతమ్మ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

▸ మోడి సారధ్యంలో అగ్రగామిగా దేశం : బీజేపీ నేత కుడుముల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం క్షతగాత్రులకు ప్రాణదానంతో సమానమని, నేరుగా ప్రాణదానమేనని ఆత్మకూరు ఏఎంసి మాజీ చైర్మెన్, బిజెపి సీనియర్‌నేత కుడుముల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినోత్సవం వేడుకలను బుధవారం ఆత్మకూరులో బిజెపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సామాజిక సేవా కార్యక్రమంగా స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈసందర్భంగా కుడుముల సుధాకర్‌రెడిండ మాట్లాడుతూ.. భారతదేశం ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలో అగ్రాదేశంగా రూపొందుతుందని, ఆయన ఆధ్వర్యంలో దేశంలో అనూహ్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని, ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతమయిందని పేర్కొన్నారు. నరేంద్రమోడీకి ఘనంగా జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మోడీ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, ఆయన దేశానికి మరింతగా సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. రక్తదానం చేసినవారికి హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, బిజెపి నాయకులు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు కరటంపాటి సుధాకర్, మండల అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, నాయకుడు ఏలూరు రామ్‌ప్రసాద్, టిడిపి నాయకుడు చంద్రా వెంకటసుబ్బానాయుడు, ఉపాధ్యాయుడు నలిశెట్టి శ్రీనివాసులు, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపోషణ పిల్లల భవిష్యత్తుకు మూలం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మజకుమారి మాట్లాడుతూ.. ప్రధానంగా స్థూలకాయ నివారణకు చక్కెర నూనెలు తక్కువగా వాడాలని, చిన్నపిల్లల ఆహార అలవాట్లు సరియైన పద్ధతిలో ఉండాలన్నారు, పిల్లలపోషణలో పురుషుల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. పిల్లల పోషణ చాలా ముఖ్యమని తల్లి గర్భం దాల్చిన నాటినుండి పిల్లలకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలని వారికి తగిన విధంగా పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని అవి సంజీవనితో సమానమని తెలియజేశారు. అంతేకాకుండా ఆధునిక సమాజంలో శీతల పానీయాలు కురుకురే, లేసులు, పిజ్జా బర్గర్‌ల వంటి వాటికి దూరంగా ఉంచాలని తెలిపారు సహజంగా లభించే ఇంటి వంటకాలు అందించాలని తల్లులకు తెలియజేశారు. డబ్బుకి ఆరోగ్యానికి



సంబంధం లేదని ఎవరైతే పౌష్టికాహారం తీసుకుంటారో వారు ఆరోగ్యంగా ఉంటారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక సర్పంచ్ నల్గొండ సృజన, అసిస్టెంట్ సిడిపిఓ శర్మిష్టా, అంగన్వాడి సూపర్వైజర్లు తేజస్వినీ, షకీలా బాలింతలు, గర్భవతులు మహిళలు ఉన్నారు.

# క్రీడ పోటీలను ప్రారంభించిన ఎంఈఓ సుబ్రమణ్యం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు అటహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం హాజరై మండలస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు మండల వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు సంబంధించి 6-10 తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు అండర్-14, అండర్-17 విభాగాలలో వాలీబాల్,ఖోఖో, కబడ్డీ, యోగ షటిల్ ఇతర క్రీడల టోర్న మెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని సైదా పురం మండలంలోని గిద్దలూరు హై స్కూల్ ఎంఎంఎల్‌డబ్ల్యూఎల్ స్కూల్ కలిచేడు తురిమెర్ల, ఊటుకూరు, మర్లపూడి, చగణం, సైదాపురం, అనంత మడుగు, ఇతర ప్రైవేటు స్కూల్, పాల్గొంటాయని, స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ షబ్బీర్ తెలియజేశారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడా కారులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి పోలయ్య,విద్యా కమిటీ చైర్మన్ నీరజ, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, సీనియర్ వ్యాయమా ఉపాధ్యాయుడు జి.రమేష్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు డి.వాసుదేవ్ కుమార్ పిడి బి.సుశీల, పిడి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## పెదకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**దుత్తలూరు/వింజమూరు, మేజర్ న్యూస్ :** దుత్తలూరు మండలము నర్రవాడ పంచాయతీ ఉలవవారి పాలెం గ్రామంలో మాదాల మంగమ్మ పెదకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మాదాల కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంతాపం వ్యక్తం చేసి, మంగమ్మ చిత్రపటంకు పుష్పాంజలి ఘటించి, వారి మరణం కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. మంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని తెలిపారు జయంతి రోజున పనిముట్లు పరికరాలను పూజించి విశ్వకర్మ భగవానుని పూజ నిర్వహిస్తారన్నారు దైవిక వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వీర ప్రతాప్ సిబ్బంది సురేష్ ఝాన్సీ తదితరులు ఉన్నారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేస కోవాలని మండల వ్యవసాయాధికారి విజయబాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నేలటూరు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటితో పంట సాగు చేయాలన్నారు. పంటల సాగులో తగు సన్వరక్షణ చర్యలు చేపట్టి ఎరువులను అధిక మోతాదులో వినియోగించ రాదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా 85 మంది యువకులు రక్తదానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం కార్యక్రమం నందు 85 మంది యువకులు స్వచ్ఛం దంగా పాల్గొని రక్త దానం చేశారు. బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమాన్ని సందర్భంగా పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, శివ, పార్టీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. అనేక సంస్కరణలు ప్రవేశపెడుతూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోరిడ్ సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక బాపూజీ నగర్ కాలనీలో కొరిడ్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బుధ వారం కావలి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు పూర్తి కోర్సులలో శిక్షణా కార్యక్రమాన్ని నైపుణ్యం గల అధ్యాపకులచే నిర్వహించారు. ఈ నైపుణ్యం శిక్షణ కార్యక్రమాలైన టీవీ మెకానిజం, కంప్యూటర్ ట్రైనింగ్, టైలరింగ్, ఇతర చేతి వృత్తి వృత్తులలో శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో సుమారు 60మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కోరీడ్ సమస్త వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్.జయపాల్ మాట్లాడుతూ.. ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామాల నుంచి ఈ శిక్షణ కార్యక్రమాలకు పేద విద్యార్థిని, విద్యార్థులను తీసుకొని వాళ్లకి శిక్షణ ఇచ్చి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు వారి కుటుంబాలకు అండగా శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్, కోరిడ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌కు మండల స్థాయి పోటీలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఆసక్తిగా ఆటల పోటీలలో పాల్గొన్నారు. జలదంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఆసక్తిగా ఆటల పోటీలలో పాల్గొన్నారు. పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు వారికి వాలీబాల్, షటిల్, చెస్, షాట్ పుట్, పోటీలను నిర్వహించారు. ఆటల పోటీలలో నైపుణ్యం చూపిన క్రీడాకారులను ఎంపిక చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పద్మనాభం, నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవస్థానంలో విశ్వగురు విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సృష్టికి మూలమైన విశ్వకర్మ గురించి పూజారులు వివరించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న సంక్రాంతి నాడు విశ్వకర్మ పూజ నిర్వహిస్తారు అన్నారు సంపద, సురక్షితమైన పని వాతావరణాలకు ప్రత్యేకగా నిలిచే ఉపకరణాలు పరికరాలు మరియు ప్రదేశాలను పూజించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. విశ్వకర్మ పూజ అనేది విశ్వానికి దైవిక శిల్పి, హస్త కళాకారుడైన విశ్వకర్మ భగవానుడు గౌరవార్థం జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అన్నారు.ఆయన జయంతిని పురస్కరించుకొని ఆలయ నిర్వహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి భాస్కరాచారి, మునగంటి తిరుపత చారి, శానంపూడి రవి తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ డీఎం బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న ఆయన్ను ఉన్నతాధికారులు పదోన్నతిపై ఉదయ గిరి ఆర్టీసీ డీఎంగా బదిలీ చేయడంతో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమన్నారు. అందరి సహకారంతో డిపో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

## దుర్గాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** చారిత్రాత్మక ప్రదేశమైన ఉదయగిరి దుర్గాన్ని పర్యా టక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఉషశ్రీని నెల్లూరులోని తన కార్యాలయంలో ఉదయగిరి అభివృద్ధి పోరం ప్రతినిధి షేక్ ఎండీ ఖాజా బుధవారం కలిసి విన్నవించారు. దుర్గాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు పలువురికి ఉపాధి కల్పించినట్లవు తుందన్నారు. స్పందించిన ఆమె రాష్ట్ర ప్రభత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించిందని, ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం తాను రచించిన రాయలనాటి ఉదయగిరి వైభవం పుస్తకాన్ని ఉషశ్రీకి అందజేశారు.

## రేపు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్ర వారం నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మురళి సమీక్షా సమావేశం నిర్వహిం చనున్నట్లు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎల్.రామ్మోహన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల ఏఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

# విశ్వకర్మ మహర్షి జయంతికి ఘన నివాళులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నిర్మాణ శాస్త్ర పితామహులు విశ్వకర్మ మహర్షి జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ అజితా వెజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విశ్వకర్మ మహర్షి ప్రపంచానికి శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని అందించిన దివ్యశిల్పి, కార్మికుల పితామహుడని, ఆయన శిల్పకళా నైపుణ్యం, నిర్మాణ రూపకల్పన, దేవతల రథాలు, ఆయుధాలైన వజ్రాయుధంతో సహా అనేక శిల్పాలు, ఆయుధాల తయారీకి ఆద్యులు అని తెలియజేశారు. విశ్వకర్మ మహర్షుల వారు దేవతల కోసం స్వర్గలోకం, ద్వారకానగరం, ఇంద్రప్రస్థ, సువర్ణ లంక, హస్తినాపురం, మయసభ వంటి అద్భుతమైన నిర్మాణాలను సృష్టించారని తెలిపారు. అదేవిధంగా విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదు, కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే అద్భుతమైన శిల్పకళా నైపుణ్యాన్ని ప్రదర్శించిన గొప్ప మహర్షి అని వివరించారు. చేతి వృత్తుల కళాకారులు, శిల్పకళ, లోహ పనులు, వడ్రంగం, ఇంజనీర్లు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు వంటి వారందరికీ విశ్వకర్మ ఒక స్ఫూర్తి.



నేడు వారిని ప్రేరణగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆమె తెలియజేశారు. అంతేకాకుండా కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చునే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చుని, నేడు వారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నమస్సుమాంజలి అర్పిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, ఏఓ చంద్రమౌళి, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, డిటిసి సీఐ నాగేశ్వరమ్మ, డిసిఆర్బి సిఐ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 20న ప్రతిష్టాత్మకంగా చెట్లు నాటే కార్యక్రమం : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 20వ తారీఖున స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో చెట్లు నాటు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు అందరూ పాల్గొని ఎక్కువ చెట్లు నాటే విధంగా చర్యలు చేపట్టామని, నగర పాలక సంస్థ కమిషనర్ వై ఓ. నందన్ సూచించారు. బుధవారం కమిషనర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శానిటరీ అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పబ్లిక్ హెల్త్ కార్మికులకు మెరుగైన వైద్యం అందేలా మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేసి వారికి వైద్య సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రిని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ



కార్యక్రమం ఇంకా మెరుగుపరిచి స్వచ్ఛ నెల్లూరు దిశగా మెరుగైన ప్రయత్నం చేయాలని పబ్లిక్ హెల్త్ సెక్షన్ వారికి సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని మురుగు కాలవల్లో ఎక్కడ చెత్త నిలువకుండా ఎప్పటికప్పుడు పూడికతీత పనులను చేపట్టి కాలువల్లో మురుగు నీరు సజావుగా పారుదలకు చర్యలు చేపట్టాలని, డీసిల్టేషన్ చేసిన తరువాత 24 గంటల లోపు చెత్తను తరలించే విధంగా చర్యలు చేపట్టాలని పబ్లిక్ హెల్త్ విభాగం వారికి కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, పబ్లిక్ హెల్త్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించాలి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ నెల 2వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత హీ సేవ-2025కు సంభందించి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం స్థానిక విఆర్‌సి మైదానం నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీని చేపట్టారు. ర్యాలీని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ జెండాను ఊపి ప్రారంభించి అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలందరూ బాధ్యత పెంచుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణకు తోడ్పడాలని, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు,



మున్సిపల్ పాఠశాలల ఎన్‌సీసీ క్యాడేట్లు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, టిపిఆర్ ఓ వాసుబాబు, విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో అంతర్జాతీయ సదస్సు ముగింపు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బుధవారం 'పర్యావరణ కాలుష్యం, పోషణ, ప్రజారోగ్యంపై అంతర్జాతీయ సదస్సు (ఐసిఈఎన్‌పిహెచ్-2025) ఘనంగా ముగిసింది. ఈ సదస్సును మెరైన్ బయాలజీ విభాగం, యోగివేమన యూనివర్సిటీ మైక్రో బయాలజీ విభాగం, ఏఐఈఓఎన్ కెఐ పబ్లిషో హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పర్యావరణ కాలుష్యం ప్రభావాలు,



పోషకాహారం ప్రాముఖ్యత, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాలపై జరిగిన అంతర్జాతీయ చర్చలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సదస్సు విజయ వంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ, మెరైన్ బయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.హనుమారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ సి.హెచ్. వెంకట్రాయిలు, ప్రో: చంద్రమౌళి, ప్రో: కె.మల్లికార్జున్, ప్రో: ఎల్.వి.రెడ్డి, పరిశోధన విద్యార్థులను వైస్ చాన్సలర్ ప్రత్యేకంగా అభినందించారు.

సూర్య

విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

## ముత్తుకూరులో భవిత వనరుల కేంద్రం ప్రారంభోత్సవం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో భవిత వనరుల కేంద్రాన్ని బుధవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభం చేశారు. ప్రైవేటు సంస్థ సి ఎస్ ఆర్ విధుల నుండి ఈ



భవనాన్ని నిర్మించింది. విద్యాశాఖ ఉన్నతాధికారులు మధుసూదన్, హేమ సుందర్, ప్రాజెక్ట్ అధికారులు, అధికార పార్టీ నాయకుల సమక్షంలో భవనాన్ని ఆయన ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేకమైన భవనం ఏర్పాటు చేయగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. పరిశ్రమల యాజమాన్యాలు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి షేక్ పర్వేజ్‌కు డాక్టరేట్ పట్టా

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహ పురి విశ్వవిద్యాలయం (వీఎస్ యూ) మెరైన్ బయాలజీ విభాగా నికి చెందిన పరిశోధన విద్యార్థి షేక్. పర్వేజ్‌కు డాక్టరేట్ పట్టా లభించింది. నెల్లూరు జిల్లా ఉద యగిరి నివాసి, షేక్ బురాన్



సాహెబ్ కుమారుడు పర్వేజ్, ఆచార్య సిహెచ్. విజయ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. (అసెస్మెంట్ అఫ్ రెసిడ్యూయల్ బిహేవియర్ ఇన్ ఆక్వాకల్చర్ ప్రోడక్ట్స్ అఫ్ కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్) అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథంలో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ఆక్వా ఉత్పత్తుల్లో మిగిలిపోయే రసాయనాల ప్రభావం, వాటి ప్రవర్తనపై విస్తృతంగా అధ్యయనం చేశారు. సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ.. 'షేక్. పర్వేజ్ చేసిన పరిశోధన ఆక్వా రంగానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. తీరప్రాంత ఆహార భద్రత, ప్రజారోగ్య పరిరక్షణలో ఇలాంటి అధ్యయనాలు కీలక పాత్ర పోషిస్తాయి. విద్యార్థులు కొత్త పరిశోధనలతో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, మెరైన్ బయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.హనుమారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. వెంకట్రాయిలు పాల్గొని పర్వేజ్‌ను అభినందించారు.

# పాలకులకు పట్టని ప్రజా సమస్యలు

● కోరంలేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా ● నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేసిన ఎంపీటీసీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పాలకులకు పట్టడంలేదు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రతి మూడు నెలలకో సారి జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి సైతం ప్రజాప్రతినిధులు, అధికారులు డుమ్మా కొడుతున్నారు. అందుకు ఉదాహరణే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదా వేస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో పద్మజ ప్రకటించడమే. గతంలో సైతం కోరంలేక సమావేశాన్ని అధికారులు వాయిదా వేసిన సంఘటనలు ఉన్నాయి. మూడు నెలలకోమారు జరిగే సమావేశానికే ఆదికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోతే ఇక అభివృద్ధి ఎలా జరుగుతు ందని, సమస్యలు ఏలా పరిష్కారమవుతాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాన్ని దీర్ఘకాలికంగా సమస్యలు వెంటాడుతున్నాయి. వాటిని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు మండిపడుతున్నారు. సమావేశాన్ని వాయిదా వేయాన్ని నిరసిస్తూ సీపీఎం ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీపీఎం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్యలు సమావేశ మందిరంలో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రీసర్వేలో జరిగిన తప్పిదాలతో రైతులు పడరానిపాట్లు పడుతున్నా పట్టించుకొనే వారు కరువయ్యారన్నారు. ఆరుగాలం కష్టించి సాగు చేసిన సజ్జ వంటకు మద్దతు ధర లేక



నష్టాలకు రైతులు తెగనమ్ముకుంటున్నారని వాపోయారు. ఉదయగిరి వైద్యశాలలో వైద్యులు లేక, సక్రమంగా వైద్యం అందక పేదలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దశాబ్దాలుగా ఆటవీ అనుమతుల్లేక ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలు పరిష్కారం పాలకులు, అధికారులు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.


# విద్యార్థులకు మట్టి సంరక్షణపై అవగాహన సదస్సు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం ఏపీ మోడల్ స్కూల్ నందు ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు మట్టి సంరక్షణ మీద అవగాహన సదస్సును పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో కే.కన్నయ్య సహాయ వ్యవసాయ సంచాలకులు మట్టి పరీక్ష కేంద్రం నెల్లూరు అధికారులు మాట్లాడుతూ భూమిలో ఉన్న పోషకాలు వాటి విలువలు అవి ఏ విధంగా మొక్కకు ఉపయోగపడతాయి అనే విషయాలు విద్యార్థులకు వివరించారు. మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనించే వ్యవసాయం గురించి అవగాహన ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రామ్మోహన్, వ్యవసాయ అధికారి జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారు మాట్లాడుతూ.. మట్టిని పొలం నుంచి సేకరించే పద్ధతులు మరియు ఏ విధంగా పరీక్షకు సిద్ధం చేసి పంపించాలి, ఫలితాలు వచ్చినాక తెలుసుకోవలసిన విషయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎన్.కవిత, మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, సైన్స్ టీచరు శివ, గ్రామ సహాయకులు ప్రవీణ్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారీ ససక్త్ పరివార్ కార్యక్రమంలో ఆయుష్ అధికారులు

**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి నూతనంగా ప్రారంభించిన కార్యక్రమం బుధవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు లాంచనముగా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్‌మెంట్ నెల్లురు జిల్లా వైద్యులు, శిబ్బంది నెల్లురు ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా సరళాహెబ్సిబా పర్యవేక్షణలో పాన్నారు. అంతేకాకుండా ఆయుర్వేద, హోమియో, యునాని మెడికల్ క్యాంపులను ఈ సమావేస కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రదానమంత్రి మోది జన్మదినం కానుకగా మహిళా సాధికారత సాదించాలనె సంకల్పంతో ప్రారంభించడం అభినందనీయం. స్త్రీని ఆరోగ్యవంతురాలిగా, శక్తిమంతురాలిగా తీర్చిదిద్దడం ద్వార్ కుటుంబాలను తద్వార సమాజాన్ని ఆర్దికంగాను, ఆరోగ్యపరంగాను తయరుచేయడం అనెది ముఖ్యలక్షం దాన్ని సాదించెవిదంగా ఆయుష్ డిపార్ట్ మెంట్ సేవల ద్వార సాధ్యమైనంతవరకు సాదించాలని అయుష్ అవగాహన, కార్యక్రమాలను మరియు విస్తృత సేవలను అందించేలా కార్యక్రమాలను రుంపొందించామని ఆయుష్ నోడల్ ఆఫీసర్ సరళ, వైద్యులు, శిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలు సెప్టంబరు 17 నుండి అక్టోబర్ 2వరకు జరుగుతాయని ప్రతిరోజు మెడికల్ క్యాంపులు ,స్త్రీల సమస్యలు ,పరిశుభ్రత గురించి అవగాహన సదస్సులు



నిర్వహించలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఆయుర్వేద వైద్యులు డా గంగాధర్, డా హేమంత్ బాబు, డా సుధారాణి, హోమియో వైద్యులు డా కరుణాకర్, డా జవహర్ రెడ్డి, యూనాని వైద్యులు డా రవిబాబు శిబ్బంది వెంకటేశ్వర్లు శివశంకర్, రామక్రిష్ణ, సందీప్ పాల్గొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు ద్వార ఆరోగ్య పరిక్షలు నిర్వహించి, తగిన మందులను అందించడమె కాకుండా, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం జరిగింది చాలమంది ఈ సేవలను వినియోగించుకున్నారు.

## పెదకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలము నర్రవాడ పంచాయతీ ఉలవవారిపాలెం గ్రామంలో మాదాల తిమ్మయ్య మాతృమూర్తి మాదాల మంగమ్మ పెదకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు పాల్గొన్నారు. మాదాల కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని సంతాపం వ్యక్తం చేసి, మంగమ్మ చిత్రపటంకు పుష్పాంజలి ఘటించి, వారి మరణం కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. మంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో వర్షం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిలో బుధవారం ఓ మోస్తారు వర్షం క రిసింది. సెప్టెంబరు మాసం ప్రారంభం నుంచి ఎండలు అధికంగా కాస్తుండడంతో ఇటు ప్రజలు, ఆటు రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ తరుణంలో ఓ మోస్తారు వర్షం కురవడం, వాతావరణం చల్లబడడంతో ఉశమనం పొందారు. వర్షం కారణంగా మురుగు కాలువలు పొంగి పొర్లడంతో రహదారులు చెత్తాచెదారంతో నిండిపోయాయి. ఈ వర్షం పండ్లతోటలకు మేలు చేకూర్చడంతోపాటు రబీ సీజన్ ప్రారంభం కానుండడంతో పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు.

## విశ్వకర్మ పూజ దినోత్సవన్ని నిర్వహించిన బీజేపీ నేతలు




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేట అలంకార్ సెంటర్లో విశ్వకర్మ పూజ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నేతలు నిర్వహించారు. విశ్వాన్ని సృష్టించిన దేవతా మూర్తి విశ్వకర్మ. విశ్వకర్మ పూజ పండుగ వాతావరణంలో నిర్వహించారు. సృజనాత్మకు నైపుణ్య అభివృద్ధికి ప్రత్యేకగా విశ్వకర్మ నిలిచారని బిజెపి యువనేత మురగ నరేష్ తెలిపారు. నేటి సాంకేతిక. యాంత్రిక. యుద్ధ వాహనాలు. ఆయుధాలు శిల్పకళలు వీటన్నిటికీ మూలపురుషుడు విశ్వకర్మ. వేదాలు పురాణాలులో ఋగ్వేదంలో సృష్టికర్తగాను అధర్వణ వేదంలో అన్నప్రదాత రైతు గాను చెప్పబడి ఉంది. నేడు సాగర గర్భంలో ఉన్న ద్వారకను శ్రీకృష్ణుని కోరిక మేరకు సముద్రంలో తేలియాడుతూ నగరాన్ని నిర్మించిన వ్యక్తి విశ్వకర్మ అని నరేష్ అన్నారు. బంగారు ఆభరణాలు తయారు చేసేవారు వడ్రంగి పని చేసేవారు మాత్రం విశ్వకర్మను పూజిస్తున్నారు. దేవత మూర్తి విశ్వకర్మను అందరూ పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో మూలపేట అధ్యక్షులు పద్మావతి, ఏవి సుబ్బయ్య. మనోశ్రావ్యా, చంద్ర, వీర రాఘవులు. అల్లూరు నాగేంద్ర సింగ్ సరస్వతి, టి.శ్రీనివాసులు, కందుకూరు శివకుమార్. విజయశ్రీ. తదితరులు పాల్గొన్నారు.

## పార్కులు సందర్శించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, మూడు జెండాల సెంటర్, 13వ డివిజన్ పాతమిట్టపాలెం, బలిజపాలెం, యలమ వారి దిన్నె, 14వ డివిజన్ వేప దరువు ప్రాంతాలలోని మున్సిపల్ పార్కులను సందర్శిం చారు. పార్కులలో పచ్చదనం, క్రీడా పరికరాలు, ఆట వస్తువులు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి, అవసరమైన నిర్మాణ పనులను వేగవంతం చేసి, పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయానికి హుండీ బహుకరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు లోని గంగ మిట్ట నందు వేంచేసియున్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయానికి టేబుల్తోకలిసిన హుండీలను కొండా వెంకటప్రసాద్ కొండా శ్రీనివాసులు సోదరులు వారి తల్లిదండ్రుల కొండ చలమయ్య చంచమ్మ, కొండా గరుడయ్య కనకమ్మ జ్ఞాపకార్థంగా అమ్మవారి ఆలయంలో ఈ బహుకరణ చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు గతంలో వింజమూరులో ట్రస్టును ఏర్పాటుచేసి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి పేదలను ఆదుకున్నారన్నారు. అలాగే హిందూ ధర్మ పరిరక్షణకై కొండ వెంకటప్రసాద్ సోదరులు ముందుంటారని తెలిపారు.